



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 288 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 05-02-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00



## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము
- కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం

న్యూఢిల్లీ -
మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్నట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ

-మిగతా 2 లో

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే
# గెలిపించండి

సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి

- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతు భరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

మిర్యాలగూడ, -
రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి.

-మిగతా 2 లో







## ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు

-మిగతా 2 లో




## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

- నరవణె పుస్తకంపై భయపడుతున్న ప్రభుత్వం
- కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ,
పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపై తీర్మానంపై ప్రధాని మోడీ మాట్లాడనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం

-మిగతా 2 లో



## మరణశాసనం రాసిన కొరియన్ గేమ్

- ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలై ఆత్మహత్య
- యూపిలో ముగ్గురు అక్కాచెల్లెళ్ల బలవన్మరణం

లక్నో,ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఉత్తర ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఆన్‌లైన్ కొరియన్ గేమ్ ముగ్గురు అక్కాచెల్లెళ్ల ప్రాణం తీసింది. ఆన్‌లైన్ గేమ్ ఆడవద్దని తల్లిదండ్రులు మందలించటంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లు 9వ అంతస్తు నుంచి కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి 2.30 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఘజియాబాద్‌కు చెందిన 16 ఏళ్ల

-మిగతా 2 లో

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్



- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

-మిగతా 2 లో



## పాక్ ఆర్మీకంటే బలూచ్ రెబల్స్ దగ్గరే గొప్ప ఆయుధాలు..

- బలూచ్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీ క్రమంగా పట్టుకోల్పోతోంది
- "బలూచ్ రెబల్స్ వద్ద 2 మిలియన్ డాలర్ల విలువైన రైఫిల్స్ ఉన్నాయి.
- ఈ సంస్థకు ఇండియాతో సంబంధం ఉంది
- బెలూచ్ రెబల్స్ దాడులు ఆపకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయి
- పాక్ రక్షణ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ -
పాకిస్తాన్ సైన్యంకంటే బలూచ్ రెబల్స్ దగ్గరే ఆధునిక, ప్రభావవంతమైన ఆయుధాలున్నాయని పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ అన్నారు. బలూచ్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీ క్రమంగా పట్టుకోల్పోతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై మంగళవారం ఆసిఫ్ మాట్లాడారు. అక్కడి పరిస్థితుల్ని వివరించారు. "బలూచ్ రెబల్స్ వద్ద 2 మిలియన్ డాలర్ల విలువైన రైఫిల్స్ ఉన్నాయి. అవి పాక్ సైన్యం వద్ద కూడా లేవు.ఒక్కోటి రూ.4.5 లక్షల విలువగల థర్మల్ వెపన్స్ కూడా వారివద్ద ఉన్నాయి. కొన్ని అమెరికన్ ఆయుధాలు కూడా కలిగి ఉన్నారు. ఒక్కొక్కరి దగ్గర 20 వేల డాలర్ల విలువైన గేర్ ఉంది. ఇలాంటి ఆయుధాలు వారికి ఎక్కడినుంచి వస్తున్నాయి..? ఇలాంటి ఉగ్రవాద సంస్థల నాయకులు ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నారు. క్రిమినల్స్‌తో సంబంధాలున్న వారితో మేం చర్చలు జరపబోం. బీఎల్ఏ పేరు మీద దాడులు జరుగుతున్నాయి. ఈ సంస్థకు ఇండియాతో సంబంధం ఉంది. బెలూచ్ రెబల్స్ దాడులు ఆపకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయి" అని ఖవాజా హెచ్చరించారు. పాకిస్తాన్ సైన్యానికి, బలూచిస్తాన్ తిరుగుబాటుదారులకు మధ్య కొన్నేళ్లుగా యుద్ధం నడుస్తున్న సంగతి తెలిసిందే. గత నెల 31న పాక్ ఆర్మీకి, బలూచ్ రెబల్స్‌కు మధ్య భీకర యుద్ధం జరిగింది. పాక్ భద్రతా దళాలపై బీఎల్ఏ

-మిగతా 2 లో



## క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- అవగాహన కోసం షారట్ ఫలిమ్స్ తీస్తా
- క్యాన్సర్ దినోత్సవంలో చిరంజీవి

హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే

-మిగతా 2 లో

## వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

- ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్
- పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు



వేములవాడ,ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా?

-మిగతా 2 లో

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

- తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు



హైదరాబాద్,
పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని

-మిగతా 2 లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

మొదటి తరువాయి

రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2017 మార్చి నుంచి 2022 మార్చి వరకూ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వంలో రెండోసారి క్యాబినెట్ మంత్రిగా సింగ్ నియమితులయ్యారు. మున్సిపల్ పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు. 2025 ఫిబ్రవరిలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించేంత వరకూ ఆ పదవులను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు.

## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

మొదటి తరువాయి

దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

## మరణశాసనం రాసిన కొరియన్ గేమ్

మొదటి తరువాయి

నిషిక, 14 ఏళ్ల ప్రాచి, 12 ఏళ్ల పఖి ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అన్ని పనులు కలిసే చేసేవారు. కోవిడ్ సమయంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు టాస్క్ బేస్డ్ కొరియన్ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలుగా మారారు. గంటలు, గంటలు గేమ్ ఆడుతూ గడిపేవారు. అంతేకాదు.. తమ పేర్లు మార్చుకుని కొరియన్ పేర్లు పెట్టుకున్నారు. గేమ్ అడిక్షన్ కారణంగా స్కూలుకు కూడా సరిగా వెళ్లేవారు కాదు. పిల్లలు పూర్తిగా గేమ్‌కు బానిసలుగా మారటంతో తల్లిదండ్రులకు కోపం వచ్చింది. వారిని ఇకపై గేమ్ ఆడవద్దని మందలించారు. దీంతో ముగ్గురూ మనస్తాపానికి గురయ్యారు. గేమ్ ఆడకుండా బతకలేమని భావించారు. ఈ నేపథ్యంలోనే ముగ్గురూ కలిసి చనిపోవాలని నిశ్చయించుకున్నారు. మంగళవారం 8 పేజీల సూసైడ్ నోట్ రాశారు. రాత్రి 2.30 గంటల ప్రాంతంలో 9వ అంతస్తులో ఉన్న తమ ఎ÷-లాట్ కిటికీ నుంచి ఒకరి తర్వాత ఒకరు కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. బిల్డింగ్ దగ్గర పెద్ద శబ్దం రావటంతో స్థానికులు అక్కడికి వచ్చారు. నేలపై రక్తపు మడుగులో పడి ఉన్న వారిని చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మాస్ సూసైడ్స్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కాచెలెల్ల గదిలోకి వెళ్లి పరిశీలించగా అక్కడ సూసైడ్ నోట్ దొరికింది. ఆ సూసైడ్ నోట్‌లో వారు తమ బాధనంతా వివరంగా రాసుకొచ్చారు. తల్లిదండ్రులకు క్షమాపణ సైతం చెప్పారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఏం తేలిదంటే.. ప్రాచీ విపరీతంగా మొబైల్ ఫోన్ వాడేది. ఆమె కారణంగానే మిగిలిన ఇద్దరూ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలుగా మారారు. చివరకు గేమ్ అడిక్షన్ కారణంగానే ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు.

## పాక్ ఆర్మీకంటే బలూచ్ రెబల్స్ దగ్గరే గొప్ప ఆయుధాలు..

మొదటి తరువాయి

భీకర మెరుపు దాడులు చేసింది. ఆత్మాహుతి దాడులకూ పాల్పడింది. దీంతో పాక్ ఆర్మీ కూడా స్పందించింది. ఈ ఘర్షణలో ఇరువైపులా ప్రాణాలు కోల్పోయారు. 100 మందికిపైగా పాక్ భద్రతా సిబ్బంది మరణించగా, 170 మంది వరకు బలూచ్ రెబల్స్ మరణించినట్లు తెలుస్తోంది. ఇరాన్, ఆఫ్ఘన్ సరిహద్దులో ఉండే ప్రాంతం బలూచ్. ఈ ప్రాంతాన్ని 1948లో పాక్‌లో కలిపారు. ఆ తర్వాత నుంచి బలూచ్ రెబల్ గ్రూప్స్‌కు, పాక్ ఆర్మీకి మధ్య నిత్యం ఘర్షణ జరుగుతూనే ఉంది. పాక్ నుంచి స్వాతంత్రం కావాలని రెబల్స్ పోరాడుతున్నారు. బలూచ్ ప్రాంతంలో అత్యధిక విలువైన ఖనిజ వనరులు ఉండటం.. వీటిపై పాక్ కన్నేయడమే ఇందుకు కారణం.

## క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

మొదటి తరువాయి

గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో


మొదటి తరువాయి



అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

మొదటి తరువాయి



ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్-ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్దిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ÷ూఒఃఅ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ÷ూఒఃఅ ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ?అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, 'కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు' అని సీఎం అన్నారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

మొదటి తరువాయి

ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం' అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

కేసీఆర్, రాహుల్ గాంధీ మధ్య ఒప్పందం కుదిరిందని కేంద్రమంత్రి ఆరోపించారు. అందుకే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందరి ఫోన్లు ట్యాపింగ్ చేసి పౌరహక్కులు కాలరాసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. బీజేపీ కార్యాలయంలో క్లర్క్ ఫోన్ సైతం ట్యాపింగ్ చేశారంటూ విమర్శించారు. సిట్ నోటీసులు టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తద్వారా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయ దురహంకారం పెరిగిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. బీజేపీని చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గెలిస్తే మాత్రం ట్యాక్స్‌లు పెరుగుతాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలంటే మాత్రం.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి తీరాలని కేడర్‌కు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి.. బీజేపీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు.


# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

మొదటి తరువాయి

సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

మొదటి తరువాయి




నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమిషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకుడు పొడుగు శ్రీనివాసులు



**తెలకపల్లి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొడుగు శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం రెండవ రోజు ఉత్సాహభరితంగా సాగింది. ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రజలను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500కి గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, ఉద్యోగాల భర్తీ వంటి పథకాలను గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదల, రైతుల, మహిళల పార్టీ అని, ప్రజల అభివృద్ధే లక్ష్యమని తెలియజేస్తూ తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గత ప్రభుత్వాల అసమర్థత వల్లే ఆమనగల్లు పట్టణం దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన ఆమనగల్లు పట్టణంలో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రూ. 100 కోట్లు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఆమనగల్లు మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఆమనగల్లు మున్సిపాలిటీ వెనుకబాటుకు గురైందన్నారు. బి ఆర్ ఎస్ బిజెపిలు కేవలం రాజకీయ స్వార్థం కోసమే పాకులాడాయి తప్ప ఆమనగల్లు అభివృద్ధిని గాలికొదిలేశాయని గుర్తు చేశారు. వారి పాలనలో కనీస మౌలిక వసతులు కూడా కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఆ కల్వకుర్తి ఆమనగల్లు మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పారు. ఇప్పటికే రూ.63 కోట్ల నిధులు కేటాయించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్,మెకానిక్ బాబా,మండల అధ్యక్షుడు జగన్, విజయ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం





**అమ్రాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాయలగండి శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో జరగనున్న జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం ఫిబ్రవరి 6న ఉదయం 11 గంటలకు కళ్యాణమండపంలో జరుగనుంది. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, వైద్య, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్, శానిటేషన్ శాఖల అధికారులు, పత్రికా విలేకరులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు హాజరుకానున్నారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలం, అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు, చెన్నకేశవ స్వామి భక్తులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, కుల పెద్దలు, యువకులు కూడా పాల్గొనాలని దేవస్థానం కార్యక్రమ నిర్వహణ విభాగం ఆహ్వానం అందించింది.

## అంతరాష్ట్ర మార్కెట్ల అధ్యయన పర్యటన



**పెద్దపల్లి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఇతర రాష్ట్రాల్లోని ఆధునిక మార్కెటింగ్ విధానాలను పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటన చేపట్టింది. వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి నేతృత్వంలో బృందం ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు మామిడి మార్కెట్, తమిళనాడులోని మధురై స్మార్ట్ ఫుడ్ మార్కెట్‌ను సందర్శించింది. చిత్తూరులో ఆసియాలోనే అతిపెద్ద మామిడి మార్కెట్‌గా పేరొందిన వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్ఫిగ్ పరిశ్రమతో అనుసంధానం వంటి అంశాలను అధికారులు వివరించారు. అనంతరం మధురై స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్మార్ట్ ఫుడ్ మార్కెట్‌ను పరిశీలించిన బృందం, పరిశుభ్రత, క్రమబద్ధీకరించిన విక్రయ విధానాలను అధ్యయనం చేసింది. ఈ పర్యటన ద్వారా ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు కూడా అందించేందుకు ప్రయత్నిస్తామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, సభ్యులు కొమ్ము కరుణాకర్, కోలూరి చందు, కనకయ్య, రాజేశం, శ్రీనివాస్, చంద్రయ్య, గౌస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గోదావరిఖని పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు కడుపునొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించగా, పరీక్షల్లో గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. వైద్యులు ఆధునిక పద్ధతిలో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ అమర సింహా రెడ్డి నేతృత్వంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామం, డాక్టర్ భవాని పాల్గొన్న ఈ శస్త్రచికిత్సను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి ఆధునిక సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని సూపరింటెండెంట్ తెలిపారు.

## ప్రజలకు మెరుగైన సేవల కోసమే ప్రభుత్వ ఆసుపత్రిలో స్టార్ పెర్ఫార్మర్ అవార్డులు




**పెద్దపల్లి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల సిబ్బంది పనితీరు ఆధారంగా స్టార్ పెర్ఫార్మర్ అవార్డు అందజేస్తున్నారు. ఫిబ్రవరి నెలకు గాను డాక్టర్ సాయి భవాని, లాబ్ టెక్నిషియన్ పి. అజయ్ తమ తమ విభాగాల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్, డా. విజయ్ కుమార్, ఆర్ఎంఓ, జమున నర్సింగ్ సూపరింటెండెంట్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలమూరు సభకు హాజరైన బీజేపీ శ్రేణులు



**అమ్రాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అమ్రాబాద్ మండల బీజేపీ కార్యకర్తలు మహబూబ్‌నగర్‌లో జరిగిన విజయ సంకల్ప సమ్మేళనం కార్యక్రమానికి హాజరయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి తెలంగాణ గడ్డపై అడుగుపెడుతున్న నితిన్ నబిన్‌కు స్వాగతం పలకడానికి అమ్రాబాద్ కషాయం కార్యకర్తలు, జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి నాగరాజు, నొమల చంద్రయ్య, రామకృష్ణతో పాటు అభిమానులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సమ్మేళనం ద్వారా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలాన్ని చాటుకోవాలని కార్యకర్తలు సంకల్పించారు.

## బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 19వ వార్డు కొత్త బస్టాండ్ దగ్గర జరుగుతున్న బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి కాంట్రాక్టర్లను కోరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న బ్రిడ్జిని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుర పోరులో బీజేపీ జెండా ఎగరాల్సిందే

- మంత్రి బండి సంజయ్



**సిరిసిల్ల/వేములవాడ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సిరిసిల్లలో అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజకీయ వ్యభిచారం చేస్తోందని, స్పీకర్ తీర్పులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరగలేదని, మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి భారీ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వేములవాడలో కూడా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని, ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన భరోసా మేరకు వరదల్లా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సమావేశాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణాల్లో భారీగా తరలివచ్చిన జనంతో ఎన్నికల సందడి నెలకొంది.

## జాతర అనంతరం అస్తవ్యస్థంగా ఆలయ ప్రాంగణం



**పాలకుర్తి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో జరిగిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పూర్తయిన తర్వాత ఆలయ పరిసరాలు అస్తవ్యస్థంగా మారాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో సమర్పించిన వస్త్రాలను ఆలయం బయట నిర్లక్ష్యంగా పారవేయడం తమ మనోభావాలను దెబ్బతీసే చర్య అని వారు మండిపడ్డారు. జాతర అనంతరం ఆలయ ప్రాంగణం మొత్తం కోళ్లు, మేకల కళేబరాలతో నిండిపోవడంతో దుర్గంధం వ్యాపించి శ్వాస తీసుకోవడానికే ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.దోమలు, ఈగలు పెరిగి మూడు గ్రామపంచాయతీల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆలయ కమిటీ వెంటనే స్పందించి ప్రాంగణాన్ని శుభ్రం చేయాలని భక్తులు కోరుతున్నారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్




**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తిరుపతిలో ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయించారని ఆరోపిస్తూ మోహన్ బాబు యూనివర్సిటీపై ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ నిరసన చేపట్టింది. తెలంగాణ చౌరస్తా వద్ద ప్లకార్డులతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు యూనివర్సిటీ అక్రమాలను తీవ్రంగా ఖండించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థుల నుండి దాదాపు 26 కోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. వసూలు చేసిన డబ్బులను వెంటనే తిరిగి ఇవ్వాలని, విద్యార్థి సంఘాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. లేనిపక్షంలో మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, సహాయ కార్యదర్శులు గట్టు ఆకాష్, భోగేశ్వర్, కమిటీ నాయకులు రత్నం సురేష్, సందేశ్, రాకేష్, అక్షయ్, శ్రీశైలం, వరుణ్, విష్ణువర్ధన్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని హమాలి యూనియన్ పిలుపు




**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక--కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాష్ట్ర హమాలి యూనియన్ అధ్యక్షుడు నూకం బాలయ్య పిలుపునిచ్చారు.కల్వకుర్తి సివిల్ సప్లై గోదాం ఇన్‌చార్జి శశిధర్‌రావుకు సమ్మె నోటీసు అందజేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి. ఆంజనేయులు, హమాలి యూనియన్ నాయకులు జంగయ్య, యాదయ్య, పర్వతాలు, బీరయ్య, కృష్ణ, నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని సంకెళ్లు వేసినా మా పోరాటం ఆగదు

**జనసేన పార్టీఇంచార్జ్ ఎస్టిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ కోర్ర చందు నాయక్.**

**దేవరకొండ ఫిబ్రవరి 04. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**



మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్ ఎలక్షన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో జనసేన పార్టీ ఇంచార్జ్ కొర్ర చందు నాయక్ ను పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి దేవరకొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం జనసేన పార్టీ ఇంచార్జ్ కొర్ర చందు నాయక్ మాట్లాడుతూ, గిరిజన లంబాడి ప్రజలకు అన్యాయం చేసి ఏ మొఖం పెట్టుకొని ఓటు అడగడానికి వచ్చారని గిరిజన లంబాడి ఆరాధ్య దేవుడు సేవలాల్ మహారాజ్ మందిరము నల్లమల్ల అడవిలో నిర్మిస్తా అన్నావ్ యావత్ లంబాడి అన్ని సంఘాల నుంచి మద్దిమడుగులో వద్దు మాకు హైదరాబాద్ లోనే కావాలని అన్నాము గిరిజన లంబాడి లను అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్నారని మా గిరిజన లంబాడి బిడ్డలు ఓటు తోటి మీకు బుద్ధి చెపుతారని వెంటనే మీ నిర్ణయం మార్చుకొని సేవలాల్ మందిరము హైదరాబాద్ లోనే పది ఎకరాలలో నిర్మించాలని చందు నాయక్ అన్నారు. లేనియెడల అన్ని సంఘాల తో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తామని హెచ్చరించారు.

## మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఉప్పునుంతల మండలంలోని కంసానిపల్లి గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా మండలి సమైక్య భవనానికి గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళా సంఘాల అభివృద్ధి, వారి కార్యకలాపాల బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ భవనం ద్వారా మహిళలకు శాశ్వత వేదిక లభిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, కట్ట శేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ గడపగడప ప్రచారం

**కొల్లాపూర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గడపగడప ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘుప్రోలు చంద్రశేఖర చారి, 10వ వార్డు అభ్యర్థి పుట్టపాగ రాముడు, 11వ వార్డు అభ్యర్థి ఎం.డి. రుక్మదీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కొనసాగించాలంటూ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## సివిల్స్ నోటిఫికేషన్ విడుదల

**-మే 24న ప్రిలిమ్స్**
**-ఆగస్టు 21 నుంచి మెయిన్స్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

సత్యమేవ జయతే
UPSC

సివిల్ సర్వీసెస్ పరీక్ష(సీఎస్ఈ), ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్(ఐఎఫ్ఎస్) పరీక్ష, 2026 కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులై, ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 24వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని యూపీఎస్సీ తెలిపింది. సివిల్ సర్వీసెస్ పరీక్ష ద్వారా 933 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నది. ప్రిలిమినరీ పరీక్ష 2026 మే 24న జరుగుతుంది. మెయిన్ పరీక్ష 2026 ఆగస్టు 21న ప్రారంభమవుతుందని నోటిఫికేషన్ పేర్కొన్నది.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికై నిధుల మంజూరు



**హుస్నాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం 161 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఇందులో కవర్డ్ షెడ్డు నిర్మాణానికి 101 లక్షలు, డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం నిర్మాణానికి 47 లక్షలు, కూరగాయల మార్కెట్ మొదటి అంతస్తులో చైర్మన్ ఛాంబర్, మీటింగ్ హాల్ నిర్మాణానికి 13 లక్షలు కేటాయిస్తూ పరిపాలన ఉత్తర్వులు జారీ అయ్యాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఈ నిధులు కేటాయించబడినందుకు కోహెడ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కోహెడ మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్ష

**- సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేపు చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ శివారులో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు.సభా ప్రాంగణం, హెలిపాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. భారీ పోలీస్ మోహరింపు, డ్రోన్ నిఘా, ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు, బారికేడ్ల నిర్మాణం వంటి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సమీక్షలో పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, ఐ అండ్ పిఆర్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యుడిగా హన్ను కు మంత్రి హామీ



**నల్లగొండ ,ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మైనార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో విశేష సేవలు అందించి పాత బస్తి 27 వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేసి బరిలో నిలబడ్డ హన్ను రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కో ఆప్షన్ సభ్యుడు గా ఇస్తానని హామీ ఇవ్వడంతో కార్పొరేటర్ గా విత్ డ్రా చేసుకున్నారు. కార్పొరేషన్ లో కోఆప్షన్ సభ్యుడిగా ఇస్తానని హామీ ఇవ్వడంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. హన్నుకు కో ఆప్షన్ సభ్యుడు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి భవనానికి భూమి పూజ



**వెల్దండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని 7 వార్డులలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఇందిరమ్మ మహిళా శక్తి భవనానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ, వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అదేవిధంగా రూ.6 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రాయలగండి జాతర సమీక్షకు ఎమ్మెల్యే వంశీకృష్ణ రాక



**పదర, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పదర మండలంలోని రాయలగండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 6న జాతర సమీక్ష సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులు.





సుల్తానాబాద్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులు

**ఎలిగేడు, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎలిగేడు మండల కాంగ్రెస్ నాయకులు సుల్తానాబాద్ లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను మరియు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని బలపరిచి రాబోయే రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి,లాలపల్లి సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి,ఎలిగేడు మాజీ ఎంపిటిసి బూర్ల సత్యనారాయణ సింగల్ విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్ లాలపల్లిమాజీ సర్పంచ్ బాసంపల్లి కొండయ్య కాంగ్రెస్ నాయకులు గోపు లక్ష్మారెడ్డి,ముత్కుల అనిల్ తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**- వెటర్నరీ డాక్టర్ ఝాన్సీ**



**ఎలిగేడు, ఫిబ్రవరి 4:(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎలిగేడు మండల వెటర్నరీ డాక్టర్ ఝాన్సీ బుధవారం తెలిపారు. ఈనెల 5న సుల్తాన్ పూర్, ముప్పిరి తోట, 7న నర్సాపూర్ గ్రామాలలో పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలకు నిపుణులైన అధ్యాపక బృందం ,నిష్ణాతులైన పశు వైద్యాధికారులు హాజరై పశు వుల సంరక్షణ పై అవగాహన కల్పించడంతోపాటు పశువులలో సంక్రమించే వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు అందజేయనున్నట్లు రైతులు పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కౌలు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాలుగు గ్రామాల రక్షిత కౌలు రైతులకు 1400 ఎకరాల భూములపై పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.తరువాత ఆర్డీవో అనంతరెడ్డికి మెమోరాండం అందజేశారు. రైతులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎంఆర్వో భూములను పరిశీలించి రికార్డుల్లో పేర్లు నమోదు చేయాలని రైతులు కోరారు.పంట పొలాలకు విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే కరెంటు మంజూరు చేయాలని, యూరియా ఎరువులు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ భూములను "ఫ్యూచర్ సిటీ" పేరుతో స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని రైతులు స్పష్టం చేశారు.ఈ ధర్నాకు సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. యాదయ్య, మండల కార్యదర్శి ఏ. నర్సింహా, సింగారం సర్పంచ్ బి. కృష్ణ, కౌలు రైతుల పట్టాల సాధన కమిటీ కార్యదర్శి జె. రాములు, శాఖ కార్యదర్శి సురేష్, జంగయ్య, శ్రీశైలం, గణేష్, యాదయ్య, సంజీవ్, నర్సింహా, గోపాల్, ముత్యాలు, చంద్రకళ, సువర్ణ, మంజుల, రాములమ్మ, శోభ, సాలమ్మ, అచ్చమ్మ, బాలమ్మ, అంసమ్మ, ఆంజయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి:

**-మోడీ మెడలు వంచేంతవరకు ఉద్యమాలు ఆగవు**
**- సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్**



**నల్లగొండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాల తో మోడీ మెడలు వంచుతామని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు.బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రంను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ తిప్పర్తి మండల కార్యదర్శి పోకల శశిధర్ ,సిఐటియు నాయకులు పాలడుగు చంద్రయ్య, ఎలక కోటిరెడ్డి, రుమాన వెంకటమ్మ, సుధాకర్ రెడ్డి, చంద్రయ్య, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

**-దేవరకొండ పట్టణంలో పట్టు చూపిద్దాం.**
**--బిఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ ఫిబ్రవరి 04. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 02వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అంకురి శివ ప్రసాద్ కి మద్దతుగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఎన్నికల నమూనా బ్యాలెట్ లో సీరియల్ నెంబర్ 01 పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అంకురి శివ ప్రసాద్ కి గెలిపించాలని 02వ వార్డు ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పారదర్శక పాలనను అందిస్తోంది మన కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ బిడ్డల కలలను నిజం చేయడమే మా అంతిమ లక్ష్యం.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడమే మా విజయానికి నిదర్శనం. దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని,గత పాలకులు అభివృద్ధి విషయంలో మొద్దు నిద్ర పోయారని విమర్శించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి సొంతింటి కల నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, సన్న వడ్ల బోనస్, రైతు రుణమాఫీ, 5 లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపుదల, రైతు భరోసా మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో విఫలం అయ్యారని మళ్లీ ఎ మొహం పెట్టుకొని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు..

# మరణశిక్షల కేసుల్లో ఆచితూచి!

**8% మరణ శిక్షలను మాత్రమే సమర్థించిన హైకోర్టులు**

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 4:(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మరణ శిక్షల కేసుల్లో ఎడాపెడా శిక్షలు విధించకుండా ఉన్నత న్యాయస్థానాలు ఆచితూచి అడుగేస్తున్నాయి. గత పదేండ్ల మరణ శిక్షల డాటాను విశ్లేషించగా, ఇటీవలి కాలంలో హైకోర్టు ఏ మరణ శిక్షనూ ధ్రువీకరించ లేదు. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీకి చెందిన క్రిమినల్ లా అడ్వకేసీ గ్రూప్ అయిన స్కేర్ క్లినిక్ చేసిన అధ్యయనం ప్రకారం వివిధ కేసుల్లో అధిక సంఖ్యలో దోషులకు మరణ శిక్షలు కింది కోర్టులు విధించినా అవి హైకోర్టు స్థాయిలో నిలబడ లేదు. ఈ నివేదిక ప్రకారం 2016-25 మధ్య దేశవ్యాప్తంగా ట్రయల్ కోర్టులు 822 కేసుల్లో 1,310 మందికి మరణ శిక్ష విధించాయి. అయితే 8 శాతం మరణశిక్షలను మాత్రమే హైకోర్టులు ధ్రువీకరించాయి. హైకోర్టులు ధ్రువీకరించిన 70 మరణ శిక్షల్లో, 38 సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చి ఒక్క దానిని కూడా సమర్థించలేదు.

# బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి.. అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి ఆమనగల్లు మున్సిపాలిటీ పీఠం పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని ఆమనగల్లు మునిసిపాలిటీ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాముతో కలిసి బుధవారం నాడు రజిని సాయి చందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో ఉన్న 15 వార్డులకు గాను 15 వార్డులు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని ఆమనగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుకుందాం అని రజనీ సాయి చందు అన్నారు. ఒక్కసారి బీ ఆర్ఎస్ కు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని అగ్రగామిగా నిలిచిందని,చాలా మున్సిపాలిటీలు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో నెంబర్ 1స్థానంలో నిలిచాయి. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో నాణ్యమైన సిసి రోడ్లు ,ఇంటింటికి నల్ల కనెక్షన్లు, విద్యుత్ దీపాలు, రింగ్ రోడ్, విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఎడ్యుకేషనల్ హబ్, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ ,రైతుబంధు ,రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, కెసిఆర్ కిట్, ఇలా ఎన్నో పథకాలను అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని రజిని సాయి చందు గారు అన్నారు. ప్రజలంతా ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని రజనీ సాయి చందు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్యా నాయక్, రాము నుంతల మాజీ ఎంపీటీసీ సరితా పంతు నాయక్, అర్జున్ రావు,వడ్డే వెంకటేష్, గణేష్, నిరంజన్ గౌడ్, గుద్దేటి మహేష్ నేత, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ముఖ్యమంత్రి మిర్యాలగూడ నియోజకవర్గ పర్యటన సందర్భంగా అడవిదేవులపల్లి పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మాజీ ఎంపీపీ బాలాజీ నాయక్, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీను, యూత్ నాయకుడు మధు రాథోడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. తమపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి, బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరేటట్టు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతి ఓటరికి వివరించి, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**షాద్‌నగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందే సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ జరిగింది. జిల్లా వ్యాప్తంగా 25 వేల నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. బుక్స్ కమిటీకి ఆర్థిక సహాయం చేసిన వ్యాపారవేత్త ఆకుల కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, మాజీ అధ్యక్షుడు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త నీల రవీందర్, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్‌లో 20 మంది రౌడీషీటర్ల బైండోవర్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు భయం లేకుండా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా శాంతిభద్రతలు కాపాడుతున్నామని టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం బుధవారం టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో 20 మంది రౌడీషీటర్లను మహబూబాబాద్ ఎమ్మార్వో సమక్షంలో బైండోవర్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలనే షరతులతో షూరిటీ తీసుకుని వారిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐలు చ. అరుణ్‌కుమార్, టి. ప్రశాంత్‌బాబు, స్కె. షాకీర్, బి. మౌనిక, ఎం.డి. అలీం హుస్సేన్, సూరయ్యతో పాటు బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**- కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను, పాఠశాలలో ఉన్న వసతులను పరిశీలించిన ఆమె, జిల్లా యంత్రాంగం సమకూర్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో పోటీల్లో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్యార్థుల రోజువారీ ప్రాక్టీస్, ఆహార మెనూ గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో మెరిసిన తిప్పర్తి మోడల్ స్కూల్ విద్యార్థులు



**నల్లగొండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు నల్లగొండ అభినవ స్టేడియంలో బుధవారం జరిగాయి. ఈ పోటీల్లో తిప్పర్తి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలుర కబడ్డీ విభాగంలో, బాలికల కబడ్డీ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. ఈ విజయంపై ప్రిన్సిపాల్ ఏ. అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ అనురాధ విద్యార్థులను అభినందించారు.

## కాంగ్రెస్ తోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**ఆమనగల్లు, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రం కేశవులుకు మద్దతుగా ఆయన ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రోడ్లు డ్రైనేజీ తాగునీరు వంటి మౌలిక కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీ పాతి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మెకానిక్ బాబా, ఖాదర్, కరీం, సురేష్ నాయక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న భవన నిర్మాణ పనులు బంద్కు పిలుపునిచ్చిన సిఐటియు




**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ తెలంగాణా బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. కరీంనగర్‌లో జరిగిన 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పథకాలను రద్దు చేసి నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం కార్మికులపై దాడి అని అన్నారు. నిర్మాణ రంగంలో కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇవ్వడం వల్ల చిన్న కంపెనీలు మూతపడుతున్నాయని, పనులు లేక అనేక మంది ఆకలి చావులు చస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కదిరే రమేష్, ఉపాధ్యక్షులు పల్లా తిరుపతి, జంబుకం వెంకన్న, రాజకుమారి, సహాయ కార్యదర్శులు చక్రపాణి, సుధాకర్, సాంబయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నికోలస్ మదురోను విడుదల చేయాలి



**మాస్కో** జూన్ 3వ తేదీన అమెరికా సైన్యం వెనిజులా అధ్యక్షుడు మదురోను, తన భార్య సిలియా ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేశారు. నెలరోజులు గడిచినా మదురోను, ఆయన భార్యను అమెరికా విడుదల చేయలేదు. వీరిని వెంటనే విడుదల రష్యా పౌరులు డిమాండ్ చేశారు. మంగళవారం మాస్కోలో వెనిజులా రాయబార కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. వెనిజులాపై చేసి దాడిని వారు తీవ్రంగా ఖండించారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ సహకారంతో వెనిజులాకు సంఘీభావం తెలుపుతూ ఈ కార్యక్రమం జరిగింది.

# మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

**మహబూబాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. అన్ని వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటాయని ఎమ్మెల్యే డా. భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళీనాయక్ ధీమా వ్యక్తం చేశారు. 17, 18, 32, 27, 12, 1వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి



ఉందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తారని, వారిని గెలిపిస్తే మున్సిపాలిటీ అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రచార తీరుతో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని స్థానిక ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు.

# ఆపరేషన్ స్మైల్- XIIలో 38 మంది బాల కార్మికులకు విముక్తి

**మహబూబాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జనవరి నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ -- XII విజయవంతమైందని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టి 38 మంది బాలకార్మికులను గుర్తించి విముక్తి కల్పించామని ఆయన వెల్లడించారు. వీరిలో 33 మంది బాలురు, 5 మంది బాలికలు ఉన్నారని, 14 సంవత్సరాల లోపు 4 మంది, పైబడిన 34 మంది చిన్నారులు ఉన్నారని వివరించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 18 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం



మహబూబాబాద్, తొర్రూరు డివిజన్ల పరిధిలో పోలీసు శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ, కార్మిక, విద్యా, ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సంబంధిత ఎన్‌జీఓల సమన్వయంతో నిర్వహించబడిందన్నారు. పెట్రోల్ బంకులు, చికెన్ సెంటర్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, బేకరీలు, నిర్మాణ పనులు వంటి ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపి చిన్నారులను గుర్తించామని తెలిపారు. వీరిలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందినవారని, వారిని సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిరంతర కృషి చేస్తామని, చిన్నారులను పనిలో పెట్టుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్‌ను ఆదరించండి అభివృద్ధికి సహకరించండి : మంత్రి వాకిటి శ్రీహరి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆమనగల్లు పట్టణం దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే రూ. 100 కోట్లు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఆమనగల్లు మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ స్వార్థం కోసం మాత్రమే పనిచేశాయని, వారి పాలనలో కనీస మౌలిక వసతులు కూడా కరువయ్యాయని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధి కోసం పుర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని



ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డి, చెన్నారెడ్డి, కేశవులు, రమేష్, సురేష్, మహేష్, ఖాదర్, రహీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరికలు

**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ మున్సిపల్ పరిధిలోని 52వ డివిజన్ నుండి తెలంగాణ జాగృతి మరియు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉప్పరి సంగీతతో పాటు మరో 50 మంది ఈరోజు జాగృతిలో చేరారు. జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ స్మార్ట్ సిటీ పేరుతో జరిగిన అవినీతి, మూడు ప్రధాన రాజకీయ పార్టీల కుమ్మక్కు రాజకీయాలు, నగర పాలక సంస్థ నిధుల దారి మళ్లింపుపై ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా తెలంగాణ జాగృతి నిలుస్తుందని అన్నారు. కవితక్క నాయకత్వంలో సామాజిక తెలంగాణ, కరీంనగర్ అభివృద్ధి లక్ష్యంగా జాగృతి అభ్యర్థులు సింహం గుర్తుతో



ఎన్నికల బరిలోకి దిగారని, ప్రజలు వారిని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు చంటి శ్రీనివాస్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివారణి, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్ పాల్గొన్నారు. జాగృతిలో చేరిన వారిలో లంక భవాని, లంక మనోజ్, ఉప్పరి మనీత్, ఎస్.కే. బషీరా, రామగిరి అనవ్వ, అస్తపురం అంజలి, తాళ్ల హారిక, బుర్ర రాజు, గసికంటి సాయి వంశి, బొడ్డు పెల్లి సాయి, కుమ్మరి సాయి కృష్ణ, పండురాల రాజు, మైసాని యశ్వంత్, కుక్క రవి, బత్తుల వివేక్, మంథని ప్రసాద్, ఎండి షరీఫ్, కౌరు కోటి తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యం

- వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, తొమ్మిదో డివిజన్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి పడిశెట్టి వసంతలక్ష్మిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బుధవారం కోతి రాంపూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందని, టీఆర్ఎస్, బీజేపీతో సాధ్యం కాదని పేర్కొన్నారు. వారికి ఓటు వేస్తే వృథా అవుతుందని, గల్లీ గల్లీలో పనులు చేయగలిగేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వివరించారు. ప్రజలంతా పడిశెట్టి వసంతలక్ష్మిని ఆశీర్వదించి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, మునిపల్లి ఫణిత, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సార్వత్రిక సమ్మెకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరగనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. బొమ్మకల్ గ్రామంలోని సిమెంట్ గోదాముల వద్ద సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షులు జంగము తిరుపతి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకాన్ని నిలిపివేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. సిమెంట్ హమాలి కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హమాలి సంగం నాయకులు బాగోతం వీరయ్య, కొమురయ్య, శ్రీనివాస్, ఐలయ్య, రాములు గౌడ్, శ్రీనివాస్ కొమురయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట గ్రామ అభివృద్ధి పనులకు నాంది



**హుస్నాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అక్కన్నపేట మండలం మైసమ్మ వాగు గ్రామ పంచాయతీ పరిధిలో బోరు మోటార్ పైప్‌లైన్ ద్వారా పంచపాండవుల గుట్ట, ఐకేపీ సెంటర్‌కు విద్యుత్ కనెక్షన్ అందించారు. ఈ కార్యక్రమం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులతో అమలైంది. గ్రామ ప్రజల తరఫున మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా కేంద్రమంత్రి బండి సంజయ్ కృతనిశ్చయంతో నిధులు కేటాయిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రబాహరి విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, మాజీ సర్పంచ్ సందవేనా కుమార్, గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మడక రవికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, సాంకే సంతోష్, మేకల బాపూరావు, వంగపల్లి సాగర్, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు నీరు, విద్యుత్ సౌకర్యాలు అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## సమ్మక్క--సారలమ్మ జాతర కమిటీ సభ్యులకు ఘన సన్మానం





**మానకొండూర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:మైలారం సమ్మక్క--సారలమ్మ జాతర విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా జాతర కమిటీ చైర్మన్, సభ్యులను బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ లైన్ మేన్ శ్రీకాంత్, లైటింగ్ సహకారం అందించిన మడికంటి స్వామి, గ్రామ సిబ్బందిని కూడా సన్మానించారు.కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ విలసాగరం రామచంద్రం, సమ్మక్క పూజారి బుర్ర రాములు, సారలమ్మ పూజారి తోట రాజేశం, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వరాల పర్శరాములు, దుడ్డు మల్లేశం, గాలిపల్లి శంకర్, తోట పవన్, వరాల మల్లేశం తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెంచర్లకు అక్రమ మట్టి తరలింపుపై గ్రామస్థుల ఆగ్రహం





**పాలకుర్తి, జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామ శివారులో కొత్తగా వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్లకు అక్రమంగా మట్టి తరలింపుతో గ్రామస్థులు మండిపడుతున్నారు.జయ్యారం గ్రామంలోని ప్రభుత్వ భూముల నుండి లారీలలో ఓవర్‌లోడుతో మట్టి తరలిస్తున్నారని, ఈశాల తక్కల్లపల్లి గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా జరుగుతున్న ఈ చర్య ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ, ఆస్తి నష్టం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తూ, స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఎమ్మార్వో సమాధానం చెప్పాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ మట్టి తరలింపులు కొనసాగుతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పట్టా భూమిపై వివాదం

### - కలెక్టర్‌కు రైతు వినతి

**హుస్నాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన రైతు శీలం శంకర్ తన పట్టా భూమి పరిమాణం తగ్గించబడిందని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.సర్వే నెం. 72/బీ/1లో 1.20 గుంటల భూమి ఉండగా, ధరణి/పాస్‌బుక్‌లో 1.14 గుంటలుగా మాత్రమే నమోదైందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన భూమిపై మరో రైతు హక్కులు వాదిస్తున్నారని, ప్రభుత్వ భూమి పక్కన ఉండడం వల్ల తన భూమిని దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కారణంగా 0.06 గుంటల భూమి పాస్‌బుక్ నుండి తొలగించబడిందని, దీనిపై DER022501241571 నంబర్‌తో ఆన్లైన్‌లో అప్లికేషన్ నమోదు చేసినట్లు తెలిపారు. అధికారులు స్థల పరిశీలన చేసి భూమి వివరాలను సరిచేసి కొత్త పాస్‌బుక్ జారీ చేయాలని, అలాగే జోక్యం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# సామాజిక సమానత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### - కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భగత్ నగర్ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలు, వృద్ధులు అందరికీ న్యాయం, సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి అవకాశాలతో ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. జిల్లా రెవిన్యూ అధికారి బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం ముందుకు సాగుతుందని, విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థుల కోసం అమర్చిన గీజర్, ఇతర సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

## కోల్‌కతాలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయిన టర్కీ విమానం




**న్యూఢిల్లీ ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
టర్కీకి చెందిన విమానం కోల్‌కతాలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయింది. నేపాల్ రాజధాని ఖాట్మాండ్ నుంచి ఇస్తాంబుల్ (టర్కీ) వెళ్తున్న విమానాన్ని బుధవారం మధ్యాహ్నం కోల్‌కతాలో ల్యాండ్ చేయాల్సి వచ్చింది. టీహెచ్‌వై 727 అనే విమానం బుధవారం మధ్యాహ్నం 01.28 గంటలకు ఖాట్మాండ్‌లోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరింది. విమానం గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే కుడివైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గుర్తించిన పైలట్లు వెంటనే ఎయిర్ పోర్టు సిబ్బందికి సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో దాదాపు పది నిమిషాలు ఆ విమానం అలాగే గాల్లోనే ఎగిరింది. దీంతో అధికారుల సూచన మేరకు విమానాన్ని తిరిగి త్రిభువన్ ఎయిర్ పోర్టుకు రప్పించారు. అక్కడ ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. దాదాపు 15 నిమిషాలపాటు ఎయిర్ పోర్టు మూసేశారు. అనంతరం తిరిగి విమానం కోల్‌కతాలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాలని నిర్ణయించారు. తిరిగి అక్కడి నుంచి బయల్దేరిన విమానం 02.49 గంటలకు కోల్‌కతాలోని సుభాష్ చంద్రబోస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ అయింది. ప్రస్తుతం అక్కడ విమానానికి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటన సమయంలో విమానంలో మొత్తం 236 మంది ఉన్నారు. వీరిలో 225 మంది ప్రయాణికులు కాగా.. 11 మంది సిబ్బంది. భారత ఎయిర్‌పోర్ట్ అధికారులు అక్కడి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## రాహుల్ గాంధీ -- రవ్‌నీత్ బిట్టుల మధ్య మాటల యుద్ధం



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పార్లమెంటు ఆవరణలో రాహుల్‌గాంధీ- కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ బిట్టుల మధ్య మాటల యుద్ధం జరిగింది. రాహుల్ రవ్‌నీత్‌ని ద్రోహి అంటే.. రవ్‌నీత్ దేశ్‌కా దుష్మన్ అని వ్యాఖ్యానించారు. యూరోపియన్ యూనియన్, అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాలపై పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు బుధవారం పార్లమెంటు మకర ద్వార్ వద్ద నిరసన చేపట్టారు. ఈ క్రమంలో రవ్‌నీత్ బిట్టు ఎంపీలు నిరసన వైపుగా వచ్చారు. ఆ సమయలో రాహుల్ రవ్‌నీత్ బిట్టుతో 'హలో బ్రదర్, నా దేశ ద్రోహి మిత్రమా.. మీరేమీ చింతించకండి.. మీరు తిరిగి (కాంగ్రెస్‌లోకి) వస్తారు అని అంటూ కరచాలనం చేయడానికి చేయనందించారు. అయితే రవ్‌నీత్ బిట్టు రాహుల్ చేయి అందుకోవడానికి తిరస్కరించారు. రాహుల్ మాటలకు స్పందనగా.. రవనీత్ బిట్టు రాహుల్‌ని దేశ్ కే దుష్మన్ (రాష్ట్రానికి శత్రువు) అని అన్నారు. పైగా నిరసన చేస్తున్న ఎంపీలను ఆయన ఎగతాళి చేశారు. నిరసన చేస్తున్న ఎంపీలనుదేద్దశించి 'వారు యుద్ధంలో గెలిచినట్లుగా కూర్చున్నారు' అని హేళన చేశారు. కాగా, రవ్‌నీత్ బిట్టు 2024లో కాంగ్రెస్‌ని వదిలి బిజెపిలోకి చేరారు.

## దేవాలయ నగల దొంగతనం కేసులో పట్టుబడ్డ నిందితుడు







**పాలకుర్తి, జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బసంతనగర్ గ్రామంలోని శ్రీ కోదండరామాలయంలో జరిగిన నగల దొంగతనం కేసులో నిందితుడు పట్టుబడ్డాడు.పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ వివరాల ప్రకారం, బసంతనగర్ రాంనగర్‌కు చెందిన తన్నెమట్టి సాయి మద్యానికి బానిసై అనేక చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినవాడని తెలిపారు. కుటుంబ సమస్యల కారణంగా మళ్లీ చోరీ చేయాలనే ఆలోచనతో అర్ధరాత్రి గుడి తలుపులు పగులగొట్టి శ్రీ సీతారాముల వెండి హస్తాలు, కిరీటం, కళ్ళు, పట్టి నామాలు, పుస్తేలు దోచుకున్నాడు.చోరీ చేసిన నగలను ఇంటిలో దాచిపెట్టిన సాయిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. అనంతరం నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ నూతి శ్రీధర్, కానిస్టేబుల్ శ్రీనివాస్, శరత్, ఫింగర్ ప్రింట్స్ కానిస్టేబుల్ రాజేష్‌లను ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్, సీఐ ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## విధ్యానగర్ కాలనీ తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్



**ఆమనగల్లు, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విధ్యానగర్ కాలనీకి స్థానిక ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను లేఖ రూపంలో సిద్ధం చేసి వినతిపత్రంగా అందజేశారు.ప్రధానంగా తాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ, కృష్ణా నీటిని అందించి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఇళ్ల మధ్యగా వెళ్తున్న ప్రమాదకర విద్యుత్ లైన్లు, వీధి దీపాల లేమి, సీసీ రోడ్లు లేకపోవడం, అంతర్గత మురుగు కాలువలు లేకపోవడం, కరెంట్ ఫ్లక్చుయేషన్, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వంటి సమస్యలను వివరించారు. ప్రజల భద్రత కోసం హైమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాషా, యూత్ ప్రెసిడెంట్ ఉదయ్, జంగయ్య, వంశీ, శర్మ, దొరబాబు, భూమినాథన్, శ్రీను, కమల, ప్రేమలత, ధోళి తదితరులు పాల్గొన్నారు.